క్లుప్తంగా

సీఎంను కలిసిన మైనారిటీ సెల్ నేత మజీద్



సీఎంతో రాష్ట్ర మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్, పక్కన మంత్రి సురేష్

పెద్దదోర్నాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఇడుపులపాయలో జరిగిన కార్యక్రమాల్లో ఉన్న ముఖ్యమంత్రిని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి ఆయన కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం పెద్దదోర్నాలలో మైనారిటీల వివాహాది శుభకార్యాలకు సంబంధించి షాధీఖానా ఏర్పాటుకు కోటి రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అంతకు ముందు ముస్లిం మైనారిటీ సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ అంజాద్‌బాషాను మర్యాద పూర్వకంగా కలిసి కలిసి షాధీఖానా నిర్మాణంపై చర్చించారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం..



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు రూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మండలంలోని గడికోటలో శనివారం గ్రామ సచివాలయం, ఆర్‌బీకే నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామ సచివాలయానికి రూ.40 లక్షలు, ఆర్‌బీకేకు రూ.21.80 లక్షల నిధులు వెచ్చించి అన్ని వసతులతో భవనాలు పూర్తి చేసుకుని ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎంపీపీ కడప లక్ష్మి, జెడ్పీటీసీ బుడతా మధు, ఎంపీడీఓ హేమలత, గ్రామ సర్పంచి బంగారు, ఎంపీటీసీ పిడుగు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ బాలాజీనాయక్, ఏఓ విజయ భాస్కర్‌రెడ్డి, పీఆర్ డీఈ ప్రసాదరావు, కార్యదర్శి నాగసుధ, వైస్ ఎంపీపీ నోవెల్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ నెల 3,4, తేదీల్లో జిల్లాల్లోని వివిధ రకాల ప్రభుత్వ మేనేజ్‌మెంటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి క్రికెట్, రన్నింగ్, మ్యాచింగ్ గేమ్, లెమన్ స్పూన్, స్పీడ్‌వాకింగ్, మ్యూజికల్ చైర్స్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎర్రయ్య, మండ్లా రామాంజనేయులు, మౌలాలీ, నారాయణ తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకుడు



టీడీపీ నాయకుడికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అన్నా

బేస్తవారిపేట: మండలంలోని పాపాయిపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు సాల్వ వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ కండువాతో వైఎస్సార్ సీపీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్త పిక్కిలి సురేష్ కుటుంబం పార్టీలో చేరింది. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలి భర్త దగ్గుబాటి బాలరంగయ్య, సర్పంచ్ తండ్రిబుద్దులప్రేమానంద్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

గిద్దలూరు రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ సమీపం పీర్ల చావిడి వద్ద మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, కమిషనర్ వై.రామకృష్ణయ్య, మెప్మా సీఎంఎం ప్రసాద్, సీఓ ఎస్‌డీ మైమున్నీసా, పట్టణ సమైక్య అధ్యక్షురాలు బెల్లం రమాదేవి, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.



త్రిపురాంతకం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ కన్వీనర్



కొమరోలు: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అమూల్య



కంభం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పుల్లలచెరువు: వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

వైఎస్సార్ చిరస్మరణీయులు



గిద్దలూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా



రాయవరం వద్ద వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి



మార్కాపురం: తూర్పువీధిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ

గిద్దలూరు రూరల్: దివంగత నేత వైఎస్సార్ చిరస్మరణీయులని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదని, ఆ మహానుభావుడి భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఆశయాలు ఉండిపోయాయన్నారు. జోహార్ వైఎస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి కుమారుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కాశినాయన నగర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోటా నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ భూమ నరసింహారెడ్డి, బాదం గోపాల్, బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, కంచర్ల కోటయ్యగౌడ్, నంద్యాల బాలు యాదవ్, బాలచెన్నయ్య, షేక్ మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్ పాల్గొన్నారు. రాత్రికి పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

పుల్లలచెరువు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నాయని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండలకేంద్రం, మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీటీసీలు ఎల్.రాములు, కె.వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జానకి రఘు, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి రోసిరెడ్డి, నాయకులు కాశయ్య, దానియేలు, ప్రసాద్, కాశిం, మైనారిటీ నాయకుడు యూసఫ్ ఖాన్, లక్ష్మానాయక్, వెంకటరెడ్డి, పంది వెంకటేశ్వర్లు, మంగేనాయక్ పాల్గొన్నారు. అనంతరం వైద్యశాలలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు.

మార్కాపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి జరిగిందని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ప్రజలందరికీ మరిన్ని సంక్షేమ ఫలాలు అందించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి..అని ఎమ్మెల్యే అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నియోజకవర్గంతో పాటు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, తూర్పువీధిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం, ఫీజు రియింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించటంతో వారు దేశ, విదేశాల్లో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి కౌన్సిలర్‌లు డాక్టర్ సీహెచ్ కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, మారం రెడ్డి పుష్పలత, చంద్ర, షెక్షావలి, మయూరి కాశిం, అమిరుల్లాఖాన్, రోజ్‌లిడియా, వనజాక్షి, రంగలక్ష్మి, నాగ అరుణ, కస్సెట్టి నగేష్, కరీంబాషా, ఉస్మాన్, తడికమళ్ల బాల సుబ్బారావు, లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, చాంద్‌బాషా, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, నాయకులు గుంటక వెంకటరెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, కిట్టు, బొగ్గరపు శేషయ్య, కేవీ రెడ్డి, పాపిరెడ్డి, డీవీఆర్, కాళ్ల ఆది, శ్రీనివాసరెడ్డి, ఆసీఫ్, కరీముల్లా, ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



దర్శి: గడియార స్తంభం సెంటర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న రవీంద్ర



అర్ధవీడు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

50 మంది మహిళలకు చీరల పంపిణీ

మార్కాపురం టౌన్: వైఎస్సార్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మొహిద్దీన్ శనివారం రాత్రి పట్టణంలోని తన నివాసంలో 50 మంది మహిళలకు చీరల అందించారు.

జంకె ఆధ్వర్యంలో..

మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మండలంలోని రాయవరం గ్రామం దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైఎస్సార్ చేసిన కృషిని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మందటి మహేశ్వరరెడ్డి, రాయవరం గ్రామ నాయకులు పాల్గొన్నారు. వీహెచ్ ఆర్ విద్యా సంస్థల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అర్ధవీడు (కంభం): మండల కేంద్రం అర్ధవీడులో శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు చేగిరెడ్డి పోతిరెడ్డి, వసంతమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకంతో పాటు మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, వైఎస్సార్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కో కన్వీనర్ యల్లరెడ్డి, ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యులు అన్నమ్మ లింగయ్య, మల్లికార్జున్, నాయకులు చిన్న త్రిపురారెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ ప్రాంగణం వద్ద మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

కంభం: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందులాపురం కూడలిలోని వైఎస్సార్ విగ్రహం, జంగంగుంట్ల, హజరత్‌గూడెం, తురిమెళ్ల గ్రామాల్లో నాయకులు వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. హజరత్‌గూడెంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ పేదలక చీరలు పంపిణీ చేశారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఎంపీపీ తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్‌లు బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, రసూల్, మండల కన్వీనర్ చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఏఎంసీ మాజీ చైర్మన్ చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, ఫజుల్లారహమాన్, కొత్తపల్లి శ్రీను, సయ్యద్ సలీం, రఫీ, గంగారపు కృష్ణ, శివారెడ్డి, డిష్ బాబు, పెద్దకోటేశ్వరరావు, సుభాష్ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: పేదల గుండెల్లో దివంగత నేత వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారని జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బేస్తవారిపేట జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు, పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్, ఉప సర్పంచ్ మట్టా రమేష్, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, వార్డ్ మెంబర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని పీవీ పురం, చిన్న ఓబినేని పల్లె, పిటికాయగుళ్ల, పూసలపాడు, పందిళ్లపల్లె, బేస్తవారిపేట జంక్షన్‌లో వైఎస్సార్ వర్ధంతిని పార్టీ శ్రేణులు నిర్వహించాయి.

పెద్దదోర్నాల: వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు నటరాజ్ సెంటర్‌లో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, పార్టీ నాయకులు గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్, యక్కంటి లింగారెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, రమణయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మండల కో ఆప్షన్ సభ్యులు పఠాన్ వహబ్‌ఖాన్, షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు. మండల పరిధిలోని చిన్నదోర్నాలలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, జంకె సుబ్బారెడ్డిలు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

కొనకనమిట్ల: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిచారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. శనివారం మండల కేంద్రం కొనకనమిట్లలో పార్టీ నాయకులు సూరవరపు పెదవెంకటరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, యక్కంటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహానేత వైఎస్సార్ 14వ వర్ధంతిలో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చినారికట్ల జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఆదర్శ రైతు ఉడుముల గురవారెడ్డి పాల్గొన్నారు. మర్రిపాలెం, నాగిరెడ్డిపల్లి, మునగపాడు, తువ్వపాడు, వెంగళపల్లి, పాతపాడు గ్రామాల్లో పార్టీ నాయకులు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యర్రగొండపాలెం: నియోజకవర్గంలో వైఎస్సార్ వర్ధంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యర్రగొండపాలెం రాజీవ్ అతిథి గృహం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయల్దేరి బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, మండల పరిషత్ సభ్యుడు ఎస్.విజయకుమార్, శ్రీశైలం దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ ఐవీ సుబ్బారావు, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఏఎంసీ డైరెక్టర్ కందుల సత్యనారాయణ, వివిధ విభాగాల నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఎం.కరీముల్లాబేగ్, షేక్ కాశింపీరా, వెన్నా మోహన్‌రెడ్డి, చిలకల అంకిరెడ్డి, బి.బాలచెన్నయ్య, పప్పర్తి శ్రీనివాసులు, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పొదిలి పట్టణంతో పాటు పతుల గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మాదాల వారిపాలెం, కంభాలపాడు, నందిపాలెం, ఓబులక్కపల్లి, కుంచేపల్లి, ఈగలపాడు గ్రామాలతో పాటు పొదిలి పట్టణంలోని మార్కాపురం అడ్డ రోడ్డు, విశ్వనాథపురం, పెద్ద బస్టాండ్, చినబస్టాండ్ సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. మర్రిపూడి ఎంపీపీ వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సూర్జహాన్‌బేగం, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, పేరం సూభాష్‌చంద్రబోస్‌రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, బండి అశోక్, అనికాళ్ల ఈశ్వర్‌రెడ్డి, గూడూరి వినోద్, మందలపు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డి, ఫిరోజ్, ముల్లా జాకీర్, హసన్‌వలి, అంబవరపు నారాయణరెడ్డి, రోటీ బ్రదర్స్, మోరా అంజిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గొబ్బూరులో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ యేరువ చలమారెడ్డి, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రాచర్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదోడి గుండె చప్పుడులో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పాలకవీడు సర్పంచ్ పల్నాటి లతీఫ్, ఆకవీడు ఎంపీటీసీ నందం రవి, మాజీ సర్పంచ్ ముత్యాల మధుసూదన్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టెం మార్క్, సూర పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి నివాళులర్పించారు. నాగమల్లేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, సర్పంచ్‌లు బ్రహ్మారెడ్డి, చార్లెస్ సర్జన్, వలి, నాయకులు జయరామిరెడ్డిలు పాల్గొన్నారు. తూర్పుగంగవరంలో మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, ఆదాంషరీఫ్, నాగరాజు, జక్కుల రామకృష్ణ, దేవదానం, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

దర్శి: రాజన్న రాజ్యం జగనన్నకే సాధ్యం అవుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. దర్శి మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో రాజన్న చిత్ర పటానికి, గడియారం స్తంభం సెంటర్‌తో పాటు పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. పలు విభాగాల నేతలు వెన్నపూస వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ షకీలా, ఎంపీపీ సుధా అచ్చయ్య, అమీన్ బాషా, బత్తినేని వెంకటేశ్వర్లు, ఎదురు కోటిరెడ్డి, కొరివి ముసలయ్య, కౌన్సిలర్లు బాబురావు, మేడం మోహన్‌రెడ్డి, వీసీ రెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, లావునూరి శ్రీనివాసరెడ్డి, భవనం మురళి, ఖాశీం, సర్పంచ్‌లు రాము, అంకాల శ్రీను, వేమిరెడ్డి చెన్నారెడ్డి, పుట్టరవి, యాదాల వెంకటేశ్వర్లు, కొడవటి జాన్, కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, గర్నెపూడి సామ్యేల్, గర్నెపూడి స్టీవెన్, కట్టెకోట హరీష్ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ: మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండు సెంటరులో విగ్రహానికి నివాళులర్పించారు. కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, కాలూరి రమణయ్య, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, నాగేశ్వరరావు, గఫార్, గోనె జాకోబు, కొంగలేటి మోషే, నాగరాజు, నాగేష్, పిక్కిలి అంకయ్య పాల్గొన్నారు.

దర్శి: బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం భాషా, బూచేపల్లి యూత్ షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో ఇత్తడి దేవదానం, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, సందిరెడ్డి రాజశేఖరరెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. తుమ్మెదలపాడులో విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. నలదిమ్ము రమణారెడ్డి, రాచపూడి యాకోబ్, నలదిమ్ము వెంకటేశ్వరరెడ్డి, అయ్యప్పరెడ్డి, యోగిరెడ్డి, రామిరెడ్డి, రాజశేఖరరెడ్డి, రవీంద్రారెడ్డి, రాజాసీతా రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: స్థానిక బస్టాండు సెంటరులో జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంల ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ పాల్గొన్నారు. మేరువ పిచ్చిరెడ్డి, షేక్ సైదా, పోతిరెడ్డి, ఎస్వీ నాగిరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, గోగులముడి లింగారెడ్డి, వెలుతుర్ల ఏడుకొండలు రెడ్డి, షేక్ మౌలాలి, దాసరి రమేష్, ఊట్ల వెంకటేశ్వర్లు, అన్నెం అమర్‌నాథ రెడ్డి, పి.చిన్న పెద్దయ్య, జి. రాములు, జి. రంగారావు, జి. బొల్లి కొండయ్య, ఫణి, నర్సింహులు, గుంటక నాసరరెడ్డి, ఇందూరి సుబ్బారెడ్డి, ఇందూరి పద్మ, పెద్దిశెట్టి శ్రీనివాసులు, వెంకటనారాయణ, మేరువ వెంకటరెడ్డి, నుసుం చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండల పరిధిలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత, మేడికొండ జయంతి, మేడగం వెంకటరమణారెడ్డి, భిక్షాలు రెడ్డి, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం, పిచ్చయ్య, గొంది వెంకటప్పారెడ్డి జడా ప్రసాద్, వలేటి సుబ్బారావు, అశోక్, కుంచాల నాగరాజు పాల్గొన్నారు.

కొమరోలు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శేషు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తర్లుపాడు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిర, కలుజువ్వలపాడు, పోతలపాడు, మీర్జపేట, చెన్నారెడ్డిపల్లి, తుమ్మలచెరువు, గానుగపెంట, సీతానాగులవరం, ఓబాయిపల్లిల్లో నాయకులైన శ్రీనివాసరెడ్డి, మీరయ్య, పార్వతీ రమేష్‌రెడ్డి, కె.సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, మందా కొండారెడ్డి, షాజహాన్, పెద్దమస్తాన్, తర్లుపాడు సర్పంచ్ పి. వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడిలు ఆయా గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు.

ముండ్లమూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. సూదిదేవర అంజయ్య, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, అశోక్, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. మాధవవరంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రాచర్ల: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దారవీడు: వైఎస్సార్‌కు పూలమాల వేస్తున్న నాయకులు



పొదిలి: విశ్వనాథపురంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వై.పాలెం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కొనకనమిట్ల: మహానేతకు నివాళులు



పెద్దదోర్నాల: రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేస్తున్న నాయకులు



బేస్తవారిపేట: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



తర్లుపాడు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



దర్శిలో బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



దొనకొండ: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కన్వీనర్



కురిచేడు: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ముండ్లమూరు: ఉల్లగల్లులో నివాళులర్పిస్తున్న నాయకులు



తాళ్లూరులో పూలమాలలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు